




జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు








సోమవారం 02 ఫిబ్రవరి 2026 | వెల : రూ 2/- | పేజీలు : 04 | సంపుటి : 1 , సంచిక : 246 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : కాసే అమృత





ఆన్లైన్ పేమెంట్ చేసిన ప్యాసింజర్లు

# డిజిటల్ ఆధార్‌కు నో.. నగదు చెల్లిస్తేనే టికెట్! 'మహాలక్ష్మి' పథకం అమలులో నిబంధనల చిక్కులపై మహిళా ప్రయాణికుల ఆవేదన

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ మరియు మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 'మహాలక్ష్మి' పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఫిజికల్ ఆధార్ కార్డు నిబంధన ప్రయాణికులకు శాపంగా మారుతోంది. తాజాగా హైదరాబాద్ (MGBS) నుండి సంగారెడ్డికి వెళ్లే జహీరాబాద్ డిపో ఎక్స్‌ప్రెస్ బస్సు (TS15UD6464) లో ఉదయం 10:47 గంటలకు ప్రయాణించిన ఒక మహిళా ప్రయాణికురాలు తన మొబైల్‌లోని అధికారిక e-ఆధార్‌ను చూపించగా, కండక్టర్ దానిని నిరాకరించి ₹200 ఛార్జీని UPI ద్వారా వసూలు చేశారు. నగదు చెల్లింపుల కోసం డిజిటల్ విధానాలను ప్రోత్సహిస్తున్న ఆర్టీసీ యంత్రాంగం, గుర్తింపు కార్డు విషయంలో మాత్రం డిజిటల్ ఆధార్‌ను అంగీకరించకపోవడంపై ప్రయాణికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు; డీలక్స్, సూపర్ లగ్జరీ మరియు ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండదని తెలిసినప్పటికీ, పథకం వర్తించే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా సాంకేతిక కారణాలతో మహిళలు ఇబ్బందులు పడటం సరికాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి e-ఆధార్‌ను కూడా ప్రామాణికంగా గుర్తించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## 2026 సీఎం'స్ కప్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

సందేశం టైమ్స్ : 2026 సీఎం'స్ కప్ (CM's Cup) ఛాంపియన్‌షిప్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని జనరల్ సెక్రటరీ ఏ. ప్రవీణ్ కుమార్ అధికారికంగా వెల్లడించారు. అర్హత కలిగిన విద్యార్థులను అన్ని కోచ్‌లు వీలైనంత త్వరగా https://satg.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా నమోదు చేయాలని, తమ తమ యూనిట్ల నుంచి గరిష్ట భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ ఛాంపియన్‌షిప్ ద్వారా విద్యార్థులకు ఉన్నత స్థాయి పోటీలకు పరిచయం పొందడం, తమ ప్రతిభ మరియు శిక్షణను ప్రదర్శించడం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, మ్యాచ్ అనుభవం పొందడం, భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఛాంపియన్‌షిప్‌ల వైపు పురోగతి సాధించే సువర్ణావకాశం లభిస్తుందని తెలిపారు. అలాగే గడువులోపు సకాలంలో నమోదు పూర్తి చేయడం, పాల్గొనేవారి పేరు, వయస్సు, బరువు, కేటగిరీ వంటి వివరాలు సరిగా నమోదు చేయడం, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చివరి నిమిషంలో ఎంట్రీలను నివారించాలని సూచిస్తూ, 2026 సీఎం'స్ కప్‌ను ఘన విజయంగా మార్చేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మేడారం జాతరలో తాత్కాలిక డయల్-112 కాల్ సెంటర్ విజయవంతం

సందేశం టైమ్స్ : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన మహోత్సవమైన మేడారం జాతర సందర్భంగా ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయడం మరియు అత్యవసర సేవలను వేగవంతంగా అందించేందుకు తెలంగాణ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (TGERSS) ఆధ్వర్యంలో మేడారం జాతర క్యాంప్ ప్రాంతంలో తాత్కాలిక డయల్-112 ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి జనవరి 18 నుండి 31 వరకు 14 రోజులపాటు నిరంతరంగా నిర్వహించగా, రెండు డిస్పాచ్ డెస్కులు, నాలుగు షిఫ్టుల్లో 24 గంటల సేవలతో పనిచేసిన ఈ కేంద్రం ద్వారా 500కు పైగా అత్యవసర కాల్స్‌ను స్వీకరించి వెంటనే సంబంధిత రెస్పాన్స్ వాహనాలకు పంపించడం జరిగింది, గ్రౌండ్ సిబ్బందితో సమన్వయం కోసం VHF వైర్‌లెస్ వ్యవస్థలు ఉపయోగించడంతో పాటు డ్రోన్ పర్యవేక్షణ బృందంతో సమన్వయంతో పని చేయడం వల్ల భారీ జనసమ్మర్థం నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ తాత్కాలిక డయల్-112 యూనిట్ కీలక పాత్ర పోషించిందని, ప్రధాన ప్రజా కార్యక్రమాల సమయంలో కూడా పౌరుల భద్రతే లక్ష్యంగా సమర్థవంతమైన అత్యవసర సేవలు అందించేందుకు డయల్-112 ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని TGiCCC డైరెక్టర్ తెలిపారు.




## ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు – పెండింగ్ బిల్లుల కోసం రూ.720 కోట్లు విడుదల

సందేశం టైమ్స్ : డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త తెలిపింది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం జనవరి నెలకు సంబంధించి రూ.720 కోట్లను శనివారం సాయంత్రం విడుదల చేయగా, 2022 నుంచి 2025 ఫిబ్రవరి వరకు సరెండర్ లీవుల ఎన్‌క్యాష్‌మెంట్‌కు సంబంధించిన మొత్తం పెండింగ్‌ను ఒకేసారి క్లియర్ చేసింది. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ గ్రీన్ ఛానల్ ద్వారా ఉద్యోగుల పెండింగ్ బిల్లుల నిధులను నెలవారీగా విడుదల చేస్తూ వస్తుండగా, గత ప్రభుత్వ కాలానికి సంబంధించిన బకాయిల చెల్లింపుల కోసం ప్రతి నెల రూ.700 కోట్లకు పైగా నిధులు విడుదల చేస్తామని ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చిన ప్రభుత్వం, గత సంవత్సరం జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు, ఆ తర్వాత ఆగస్టు నుంచి ప్రతి నెల కనీసం రూ.700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తోంది. తాజాగా విడుదలైన రూ.720 కోట్లలో సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌తో పాటు గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవులు, అడ్వాన్సులు వంటి బిల్లులు కూడా ఉన్నాయి.

## లోక్‌సభలో కేంద్ర బడ్జెట్ 2026–27: బయో ఫార్మా, సెమీకండక్టర్, జౌళి రంగాలకు భారీ కేటాయింపులు

### కేంద్ర బడ్జెట్ 2026–27: పరిశ్రమలకు భారీ కేటాయింపులు, LRS TCS 2%కి తగ్గింపు

సందేశం టైమ్స్ | లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, పరిశ్రమలు, సాంకేతికత, జౌళి, విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు కేటాయించడంతో పాటు, ఏపీ, ఒడిశా, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో గనుల కారిడార్ ఏర్పాటు, మూడు డెడికేటెడ్ కెమికల్ పార్కుల నిర్మాణం, ప్రస్తుత NIPERs ఆధునీకరణ, దేశంలో రెండు హైటెక్ టెక్నాలజీ రూమ్స్ ఏర్పాటు, కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు, కొత్తగా మూడు కెమికల్ రీసెర్చ్ పార్కుల ఏర్పాటు ప్రకటించారు. సెమీకండక్టర్ రంగానికి భారీ ఊతంగా సెమీకండక్టర్ మిషన్‌కు రూ.40 వేల కోట్లు కేటాయించడంతో పాటు సెమీకండక్టర్ మిషన్ 2.0 ప్రారంభం, త్వరలో నేషనల్ ఫైబర్ స్కీమ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. జౌళి రంగానికి కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక చేయూత అందిస్తూ మెగా టెక్స్‌టైల్ పార్కుల నిర్మాణం, టెక్స్‌టైల్ రంగ అభివృద్ధికి కొత్త పథకం, ఖాదీ, హ్యాండ్లూమ్, హస్తకళల ప్రోత్సాహానికి పథకాలు, అత్యుత్తమ నాణ్యత గల క్రీడా వస్తువుల తయారీకి ప్రోత్సాహక పథకం ప్రకటించారు. అదేవిధంగా 200 పారిశ్రామిక క్లస్టర్ల ఆధునీకరణకు సహాయం, SME రంగానికి రూ.10 వేల కోట్లు, మైక్రో సెక్టార్‌కు రూ.2 వేల కోట్లు, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి రూ.2 వేల కోట్లు కేటాయించారు. ఇక విద్య, వైద్య అవసరాల కోసం లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (LRS) కింద TCS రేటును ఇప్పటి వరకు ఉన్న 5–20 శాతం నుంచి 2 శాతానికి తగ్గించడంతో విదేశాల్లో చదువుకునే విద్యార్థులు, వైద్యం కోసం డబ్బులు పంపించే వారికి ఊరట కలగనుండగా, విదేశీ టూర్ ప్యాకేజీలపై కూడా TCSను 2 శాతానికి తగ్గించడంతో పేరెంట్లపై ఆర్థిక భారం తగ్గనుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.



## SIT విచారణ నేపథ్యంలో కేసీఆర్‌కు దారి పొడవునా సంఘీభావం

సందేశం టైమ్స్ : SIT విచారణ నేపథ్యంలో ఎర్రవల్లి నుంచి నందినగర్ నివాసానికి బయలుదేరిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు దారి పొడవునా ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు సంఘీభావం తెలియజేశారు.



## సంగారెడ్డి జిల్లాలో రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు, ఫిబ్రవరి 2 నుంచి సరఫరా ప్రారంభం

సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లాలో రైతులకు యూరియా కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్యా ఐఏఎస్ తెలిపారు. ఫిబ్రవరి 2, 2026 నుంచి జిల్లాలో యూరియా (UREA) ఎరువుల సరఫరా ప్రారంభమవుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న ఎరువుల డీలర్లు ఈ యూరియాను ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే విక్రయించాలని, ఆధార్ నంబర్‌తో పాటు పట్టు పాస్‌బుక్ (PPB) చూపించిన రైతులకే ఎరువులు ఇవ్వాలని ఆదేశించారు. యూరియా పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు, ఏఈఓలు పర్యవేక్షిస్తారని, ఎక్కడైనా అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు అవసరమైన మేరకే యూరియా కొనుగోలు చేసి, అనవసర నిల్వలు చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



TELANGANA
PHYSICAL EDUCATION COMMON ENTRANCE TEST – 2026
Satavahana University, Karimnagar – 505 002, Telangana

Prof. RAJESH KUMAR
Convener, TG PECET-2026
Satavahana University, Karimnagar-505 002, T.G.
Mobile: +91 98859 11520, E-mail: rajesh2sports@gmail.com

Date:30/01/2026

PRESS NOTE

The First Meeting of Test Committee of TG PECET -2026 for admission into 2 year B.PEd and D.PEd courses for the academic year 2026-2027 held today at Conference Hall of Telangana Council of Higher Education (TGCHE), Hyderabad conducted by Satavahana University, Karimnagr.

**Prof.V.Balakista Reddy**, Chairman, TGCHE, **Prof.U. Umesh Kumar,** Vice- Chancellor, Satavahana University & Chairman, TG PECET 2026, **Prof. E Purushotham** Vice Chairman-I, TGCHE, **Prof. Sk.Mahamood**, Vice- Chairman-II, TGCHE, **Prof. Sriram Venkatesh,** Secretary, TGCHE, **Prof.Rajesh Kumar**, Convener, TG PECET 2026 and others were present at the meeting.The TG PECET Committee had thorough discussions on various issues viz., Eligibility Criteria, Scheme of Examination, Norms, Schedule of Examination etc, was approved.The following is the schedule for **TG PECET-2026:-**

| S.No | Particulars | Schedule of TG PECET-2026 |
| --- | --- | --- |
| 1. | Issue of Notification | 25.02.2026 |
| 2. | Commencement of Submission of Online Applications | 02.03.2026 |
| 3. | Last date for submission of Online Application without Late fee | 05.05.2026 |
| 4. | Last date for Submission of Online Application with Late fee of Different slabs | 20.05.2026 |
| 5. | Examination Dates (Physical Efficiency and Skill Tests) | 31-5-2026 to 03-06-2026 |

For details please visit website **https://pecet.tsche.ac.in** from 25.02.2026.We request all the Media friends to give Wide Publicity.

Convener, TG PECET -2026

## TG PECET–2026 షెడ్యూల్ విడుదల – ఫిబ్రవరి 25న నోటిఫికేషన్

2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల B.P.Ed మరియు D.P.Ed కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే TG PECET–2026 పరీక్షకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు సతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ తెలిపారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (TGCHE) హైదరాబాద్‌లో నిర్వహించిన టెస్ట్ కమిటీ తొలి సమావేశంలో అర్హత ప్రమాణాలు, పరీక్ష విధానం, నిబంధనలు, షెడ్యూల్‌లను ఆమోదించగా, ఫిబ్రవరి 25, 2026న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు, మార్చి 2 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. లేట్ ఫీజు లేకుండా మే 5 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని, లేట్ ఫీజుతో మే 20 వరకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. శారీరక సామర్థ్యం మరియు నైపుణ్య పరీక్షలు మే 31 నుంచి జూన్ 3, 2026 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, పూర్తి వివరాల కోసం https://pecet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని మీడియా మిత్రులకు విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

## బహిరన్ దిబ్బ గ్రామంలో మద్యపానం నిషేధం




మెదక్ / అల్లాదుర్గం (సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి అనీల్ కుమార్ ) అల్లాదుర్గం మండలం లోని బహిరన్ దిబ్బ గ్రామంలో ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు గ్రామస్తులు.గ్రామ సర్పంచ్ పంపాటి వీరప్ప ఆధ్వర్యంలో మద్యపానం నిషేదిస్తూ ఏకగ్రీవంగా తిర్మానం చేసారు. ఇందులో బంగంగా గ్రామ తీర్మాన పత్రాని అల్లాదుర్గం ఎస్సై శంకర్ కు అందజేశారు.నిబంధనలు ఎవరైనా ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యంఆర్ఎఫ్ మేనేజర్ మహ్మద్ ఇక్బాల్‌ను ఘనంగా సన్మానించిన ఉద్యోగులు



సంగారెడ్డి/ ఫిబ్రవరి 01(సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి:బి. సంగమేశ్వర్) సదాశివపేట్ పట్టణ పరిధిలోని యంఆర్ఎఫ్ కంపెనీలో సీనియర్ మేనేజర్'గా పనిచేసి పదవీ విరమణ పొందిన మహ్మద్ ఇక్బాల్'ను యంఆర్ఎఫ్ కంపెనీ ఉద్యోగులు, కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యంఆర్ఎఫ్ కంపెనీలోని టెక్నికల్ డిపార్ట్మెంట్'లో 34 సంవత్సరాల పాటు సీనియర్ మేనేజర్'గా పనిచేసి పదవీ విరమణ పొందిన మహ్మద్ ఇక్బాల్ ను కంపెనీ యాజమాన్యం తరుపున ఘనంగా సన్మానించారు. యంఆర్ఎఫ్ కంపెనీలోని ఉద్యోగులు, కార్మికులతో నిరంతరం కలిసి మెలిసి ఉండే మహ్మద్ ఇక్బాల్ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిస్వార్థంగా కృషిచేసి, కార్మికుల పక్షపాతిగా గుర్తింపు పొందారు. యంఆర్ఎఫ్ కంపెనీ ఉద్యోగులు, కార్మికులు, నాయకుల ఆధ్వర్యంలో మహ్మద్ ఇక్బాల్'ను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. సీనియర్ మేనేజర్ మహ్మద్ ఇక్బాల్ సన్మాన కార్యక్రమంలో యంఆర్ఎఫ్ కంపెనీ ఉద్యోగులు త్రిలోకనాథ్, జయప్రకాశ్, జితేందర్ రెడ్డి, లోకేష్, శివకుమార్, వినోద్, నాగరాజు, కులకర్ణి సందీప్, కోఠి, దీపక్ కులకర్ణి, మంత్రి నాగరాజు, రాఘవేంద్ర రాజ్, నరేష్ కుమార్, సంతోష్ కుమార్, మహ్మద్ రషీద్ ఖాన్, మహ్మద్ వాజీద్, సిద్దేశ్వర్, వి రఘునాథ్ చారి,కాళిదాసు, యాదవచారి, పూర్ణచంద్ర మరియు కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# బోరంచ గ్రామంలో మానవతా సేవలు – పాకిర్ అమీన్నాకు జీఎంఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం





సందేశం టైమ్స్ నారాయణఖేడ్ ఫిబ్రవరి 1( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధిటీ సంగమేశ్వర్ )నారాయణ ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలంలోని బోరంచ గ్రామానికి చెందిన పాకిర్ అమీన్నా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జీఎంఆర్ ఫౌండేషన్ బృందం దృష్టికి వచ్చింది.ఈ విషయాన్ని శనివారం జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుడు గుఱ్ఱపు మచ్చేందర్ కు ఫౌండేషన్ సభ్యులు తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి సహాయం అందించేందుకు ఆదేశించారు.గుఱ్ఱపు మచ్చేందర్ సూచనల మేరకు బోరంచ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జీఎంఆర్ ఫౌండేషన్ బృందం కలిసి పాకిర్ అమీన్నాకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అవసరమైన ప్రతి సమయంలో తమ అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ ఆర్థిక సహాయం అందించినందుకు పాకిర్ అమీన్నా కుటుంబ సభ్యులు, గ్రామ జీఎంఆర్ ఫౌండేషన్ బృందం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో పేదలకు అండగా నిలవడం ఆయన సేవాభావానికి నిదర్శనమని వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జీఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు రాములు, నర్సింహులు, సత్తయ్య, భాదర్గాం విఠల్, లింగం, రుద్రయ్య స్వామి, అశోక్, మోహన్, శ్రీశైలం, భూమన్న, మల్లేశం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

సందేశం టైమ్స్ ,హైదరాబాద్ ,ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి... ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సౌమ్య కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.




# పోస్టల్ శాఖలో 28,740 ఉద్యోగాల భర్తీ, టెన్త్ మార్కుల ఆధారంగానే ఎంపిక

సందేశం టైమ్స్, దేశవ్యాప్తంగా భారత పోస్టల్ శాఖలో గ్రామీణ డాక్ సేవక్ (GDS), బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (BPM), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (ABPM) పోస్టుల భర్తీకి సంబంధించి సుమారు 28,740 ఖాళీలతో నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో తెలంగాణకు 519, ఆంధ్రప్రదేశ్‌కు 1,215 పోస్టులు కేటాయించారు. ఈ నియామకాల్లో ఎటువంటి రాత పరీక్ష లేకుండా, అభ్యర్థులు పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ లిస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు. గుర్తింపు పొందిన బోర్డు నుంచి 10వ తరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నిబంధనల ప్రకారం వయోసడలింపు ఉంటుంది. జనరల్, ఓబీసీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.100గా ఉండగా, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు ఫీజు మినహాయింపు ఉంది. BPM పోస్టులకు నెలకు రూ.12,000 నుంచి రూ.29,380 వరకు, ABPM/GDS పోస్టులకు రూ.10,000 నుంచి రూ.24,470 వరకు వేతనం లభిస్తుంది. జనవరి 31, 2026 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతుండగా, ఫిబ్రవరి 14, 2026 చివరి తేదీగా, ఫిబ్రవరి 28, 2026న మెరిట్ లిస్ట్ విడుదల చేయనున్నారు. పరీక్ష లేకుండా ప్రభుత్వ ఉద్యోగం సాధించే ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



# అనంతపురంలో హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు పోలీసుల సన్మానం

సందేశం టైమ్స్ ,ఆంధ్ర ప్రదేశ్, అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో "#నో హెల్మెట్ - #నో పెట్రోల్" నిబంధనను అమలు చేస్తూ, హెల్మెట్ ధరించి పెట్రోల్ వేయించుకునే ద్విచక్ర వాహనదారులను ప్రోత్సహించేందుకు అనంతపురం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.జి. పెట్రోల్ బంక్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులకు పోలీసులు సిల్వర్ కాయిన్లు, రోజా పూలు అందజేసి, శాలువాలతో సత్కరించి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, భద్రతే ప్రధానమని పోలీసులు సూచించారు.




# విదేశీ విద్య, వైద్యానికి భారీ ఊరట.. టీసీఎస్ తగ్గిస్తూ కేంద్రం కీలక నిర్ణయం

సందేశం టైమ్స్ , విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులు, మెరుగైన వైద్యం కోసం ఇతర దేశాలకు వెళ్లే వారికి కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో కీలక ఊరటనిచ్చింది. లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (LRS) కింద విదేశాలకు పంపే నగదుపై వర్తించే ట్యాక్స్ కలెక్టెడ్ అట్ సోర్స్ (TCS)ను 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ చర్యతో మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుండగా, విదేశాల్లో చదువుతున్న పిల్లల ఫీజులు, హాస్టల్ ఖర్చులు, అలాగే వైద్య అవసరాల కోసం పంపే డబ్బుపై మరింత ఆదా లభించనుంది. గతంలో అధిక టీసీఎస్ కారణంగా నగదు లభ్యత తగ్గి

అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో దివ్యాంగుల సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. 'దివ్యాంజన్ కౌశల్ యోజన' ద్వారా దివ్యాంగులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే కాకుండా, వారి ప్రతిభకు సరైన గుర్తింపు కల్పించనుంది. అదేవిధంగా 'దివ్యాంగ్ సహకార యోజన' ద్వారా ఆర్థిక సహాయం, రుణ సౌకర్యాలు అందించి వారిని స్వయం సమృద్ధులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మొత్తం మీద ఈ బడ్జెట్ విదేశీ విద్యార్థులు, వైద్య అవసరాలున్న వారు, అలాగే దివ్యాంగులకు సామాజిక-ఆర్థిక భద్రత కల్పించే దిశగా ఒక




# త్వరలో హైబ్రిడ్ ఏటీఎంలు, చిన్న నోట్లు– నాణేల లభ్యతకు కేంద్రం చర్యలు

సందేశం టైమ్స్ , ప్రజలకు చిన్న కరెన్సీ అందుబాటును మరింత సులభం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం త్వరలో హైబ్రిడ్ ఏటీఎంలను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ హైబ్రిడ్ ఏటీఎంల ద్వారా రూ.10, రూ.20, రూ.50 వంటి చిన్న నోట్లతో పాటు నాణేలు కూడా పొందే అవకాశం కల్పించనున్నారు. పెద్ద నోట్లను డిపాజిట్ చేసినప్పుడు అవసరాన్ని బట్టి చిన్న నోట్లు, నాణేలుగా మార్చుకుని తీసుకునే విధంగా సాంకేతిక ఏర్పాట్లు చేస్తున్నారు. రోజువారీ లావాదేవీల్లో చిల్లర కొరత సమస్యను అధిగమించడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఇదే క్రమంలో చిన్న కరెన్సీకి పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని చిన్న నోట్ల ముద్రణను మరింత పెంచాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)ను కేంద్ర ప్రభుత్వం కోరనుంది. ఈ చర్యలతో ప్రజలకు చిల్లర సమస్య తీరడంతో పాటు, వ్యాపారులు, ప్రయాణికులు, సామాన్యుల రోజువారీ అవసరాలు సులభంగా తీరనున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు




# కోస్ట్ గార్డ్ సేవలు అనిర్వచనీయం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సందేశం టైమ్స్, ఎంతో నిబద్ధతతో అనుక్షణం సముద్ర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ దేశానికి రక్షణ కవచంలా నిలుస్తున్న కోస్ట్ గార్డ్ దళాల సేవలు అనిర్వచనీయమని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత తీర రక్షక దళ దినోత్సవం సందర్భంగా తీర రక్షణ దళాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి, దేశ భద్రతతో పాటు మత్స్యకారులు, నావికుల రక్షణ, సముద్ర కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, ఆపత్కాలాల్లో రెస్క్యూ ఆపరేషన్లు వంటి అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న కోస్ట్ గార్డ్ అధికారులు, సిబ్బంది, యంత్రాంగం మరియు వారి కుటుంబాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.




# మెర్చంట్ నేవీలో 2,492 పోస్టుల భర్తీ, 10వ తరగతి అర్హతతో దేశవ్యాప్తంగా అవకాశాలు

మెర్చంట్ నేవీ విభాగంలో 2026 సంవత్సరానికి సంబంధించి వివిధ పోస్టుల భర్తీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా మొత్తం 2,492 ఖాళీలు ఉన్నట్లు ప్రకటించగా, 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని అధికారులు తెలిపారు. వివిధ సాంకేతిక, నాన్-టెక్నికల్ పోస్టులకు నియామకాలు చేపట్టనున్న ఈ ప్రక్రియ ద్వారా యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లోని అర్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం వంటి వివరాలను పరిశీలించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెర్చంట్ నేవీ ఉద్యోగాలు మంచి వేతనం, భవిష్యత్తు అవకాశాలతో పాటు అంతర్జాతీయ అనుభవం కల్పిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.














# ఎస్ వి కళాశాలలో అంబరాన్నంటిన స్వాగత–వీడ్కోలు వేడుకలు

సంగారెడ్డి, ఫిబ్రవరి 1, కె. సంగమేశ్వర్ ,సంగారెడ్డి పట్టణంలోని ఎస్ వి కళాశాల విద్యా సంస్థలో సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు మరియు జూనియర్ విద్యార్థులకు స్వాగత వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం(2023–25) ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి వారి తల్లిదండ్రులు శ్రీ వీరారెడ్డి పెంట ఈశ్వరమ్మ , శ్రీ వీరారెడ్డి పెంట కొండారెడ్డి గార్ల జ్ఞాపకార్థం నగదు బహుమతిని అందజేశారు.బహుమతి అందుకున్న విద్యార్థులు మాట్లాడుతూ ఈ బహుమతి మమ్మల్ని మరింతగా ప్రోత్సహించే విధంగా ఉందని, ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు చేసిన క్లాసికల్ మరియు వెస్ట్రన్ డాన్స్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సీనియర్స్ మరియు జూనియర్స్ కలిసి చేసిన పాటలు, నాటికలు అలరించాయి.చివరి సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారి భవిష్యత్తు బాగుండాలని,విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కాలేజీలో గడిపిన ఈ జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుండిపోతాయని అధ్యాపక బృందం తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణ రెడ్డి, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా విందు భోజనంతో కార్యక్రమం ముగిసింది.

# ఫిబ్రవరి నెల NTR భరోసా పెన్షన్‌లో 17,000 పైగా పేర్ల తొలగింపు




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం “ఎన్టీఆర్ భరోసా” పింఛన్ పంపిణీ కార్యక్రమం కింద ఫిబ్రవరి నెలలో 62.94 లక్షల మందికి పెన్షన్ పంపిణీ చేస్తున్నప్పటికే, వర్తమాన జాబితాలో జనవరి నెలతో సరిపోల్చినప్పుడు సుమారు 17,000 మందికి పైగా పేర్లు తొలగించినట్లు తెలిపే సమాచారాలు వెలుగులోకి వచ్చాయి. ఈ మార్పు కారణంగా పడిపోయిన సంఖ్యలో మరణాలు, వలసలు లేదా అర్హతలో మార్పులు వంటి కారణాలే ఉండవచ్చని వార్త శీర్షిక పేర్కొంది. ప్రభుత్వం ఈ మార్పును నిర్ధారించడానికి కొత్త సర్వేలు చేపట్టనున్నట్లు చెబుతున్నారు, తద్వారా నిజంగా అర్హులే పెన్షన్ పొందేలా చర్యలు తీసుకుంటారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి మొత్తం రూ.2,724 కోట్లు విడుదల చేసి సచివాలయ సిబ్బంది ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేస్తుండగా, కొంత మందికి ఏందో కారణం వల్ల ఈ నెలలో పెన్షన్ జాబితాలో పేర్లు కనిపించడం లేదు. ప్రభుత్వం ఇలాంటి మార్పులపై ప్రజలకు స్పష్టత ఇచ్చే ప్రక్రియను కూడా అమలు చేస్తోంది. తెలుగు వార్తలు గమనిక: ఏపీలో NTR భరోసా పింఛన్ పథకం సమగ్ర సంక్షేమ పథకంగా నిలుస్తోంది మరియు పెన్షన్ల పంపిణీ, అర్హుల జాబితా నిర్వహణను సమయానుసారం సక్రమంగా చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతోంది.




# ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై సంచలన ప్రచారం, ఎప్స్టీన్ ఈమెయిల్స్ ఆరోపణలను ఖండించిన విదేశాంగ శాఖ

సందేశం టైమ్స్, ప్రధాని నరేంద్ర మోదీ 2017లో చేపట్టిన ఇజ్రాయెల్ పర్యటన వెనుక అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాత్ర ఉందన్న ఆరోపణలు ఎప్స్టీన్ ఈమెయిల్స్‌లో ప్రస్తావనకు రావడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే ఈ ప్రచారాన్ని భారత విదేశాంగ శాఖ (MEA) తీవ్రంగా ఖండించింది. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన పూర్తిగా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసమే నిర్వహించబడిందని, ఇందులో ఎలాంటి మూడో దేశం లేదా వ్యక్తి జోక్యం లేదని స్పష్టం చేసింది. కొన్ని ఈమెయిల్స్ ఆధారంగా అసత్య ప్రచారం జరుగుతోందని పేర్కొన్న విదేశాంగ శాఖ, భారత్ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తుందని, జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుందని వెల్లడించింది. నిరాధార ఆరోపణలతో దేశ ప్రతిష్టను దెబ్బతీయాలనే ప్రయత్నాలను ప్రజలు విశ్వసించవద్దని కూడా స్పష్టం చేసింది.



# కేంద్ర బడ్జెట్ ఫార్వర్డ్ లుకింగ్, రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సందేశం టైమ్స్, కుప్పంలో కేంద్ర బడ్జెట్‌పై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ ఫార్వర్డ్ లుకింగ్‌గా ఉందని పేర్కొంటూ దాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లను ఆయన అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఎంఎస్ఎంఈల బలోపేతం వంటి అంశాల్లో మరింత దూకుడుగా ముందుకెళ్లేందుకు ఈ బడ్జెట్ సహకరిస్తుందని తెలిపారు. మహిళలు, రైతులు, యువత సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బ్యాలెన్స్డ్ బడ్జెట్ రూపొందించారని అన్నారు. ఏఐ సహా ఆధునిక సాంకేతికతలు, నెక్స్ట్ లెవల్ రిఫార్మ్స్, రిన్యూవబుల్ ఎనర్జీ, వన్ గ్రిడ్ నేషన్ దిశగా బడ్జెట్ సాగుతుందని చెప్పారు. హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబాద్-చెన్నై, బెంగుళూరు-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్లు తిరుపతి, అమరావతి, పలమనేరు, చిత్తూరు వంటి ప్రాంతాలను కవర్ చేస్తూ రాష్ట్రానికి గణనీయ లాభం చేకూరుస్తాయని వివరించారు. డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్‌లో ఏపీకి చోటు దక్కడం వల్ల విలువైన ఖనిజాలతో క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి అవకాశం ఉంటుందని చెప్పారు. ఐఎస్ఎం 2.0 కింద సెమీకండక్టర్ రంగానికి రూ.40 వేల కోట్లు, టెక్స్‌టైల్, పర్యాటకం, హాస్పిటాలిటీ రంగాలకు ఇచ్చిన ప్రోత్సాహం రాష్ట్రానికి ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. అరకులో పర్యాటకం, కొబ్బరి, జీడి, కోకో, చందనం వంటి పంటలకు ఊతమిచ్చే చర్యలను స్వాగతించారు. డేటా సెంటర్లకు 2047 వరకూ పన్ను మినహాయింపులు ఇవ్వడం వల్ల భారత్ డేటా సెంటర్ల హబ్‌గా మారుతుందని, విశాఖకు గూగుల్ సహా పెద్ద సంస్థల డేటా సెంటర్లు రావడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో తొలిసారిగా లాజిస్టిక్స్ రంగం అభివృద్ధిపై ప్రత్యేక ప్రస్తావన రావడం ఏపీ దృష్టికి పూర్తిగా అనుగుణంగా ఉందని తెలిపారు.



నినాదాలు చేస్తున్న BRS కార్యకర్తలు

# జై బోలో తెలంగాణ నినాదాలతో ఎగిసిన నిరసనలు – అల్లాదుర్గంలో బీఆర్ఎస్ నల్లజెండాల ప్రదర్శన

మెదక్ / అల్లాదుర్గం, ఫిబ్రవరి 1(సందేశం టైమ్స్ - నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి అనీల్ కుమార్)తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ అల్లాదుర్గం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేపట్టారు.కేసీఆర్‌ను ఉద్దేశపూర్వకంగా రాజకీయ కక్ష సాధింపులతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ, బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా “జై బోలో తెలంగాణ” నినాదాలతో మండల కేంద్రం మార్మోగింది.ప్రభుత్వం రాజకీయ వేధింపులకు పాల్పడటం తగదని, వెంటనే ఈ తీరును నిలిపివేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.ఈ నిరసనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా తమ గళం వినిపించారు.






## పటాన్చెరులో తెలంగాణ ఆటో జేఏసీ రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం

పటాన్చెరు ఫిబ్రవరి1( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ )పటాన్చెరు పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఆటో జేఏసీ రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ దస్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు మంద రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంద రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలంటే అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపేందుకు తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్లు చేసే ప్రతి పోరాటంలో ముందుండి నడిపిస్తానని, తెలంగాణ ఆటో ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో జేఏసీ అధ్యక్షులు మంద రవి కుమార్, పటాన్చెరు ఆటో యూనియన్ల అధ్యక్షులు కే. దస్తగిరి చోటు అలియాస్, పెద్దపల్లి జిల్లా, నాంపల్లి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉమర్ ఖాన్, బుగుడాల సాయిలు, నిజాంబాద్ జిల్లా బాల్రాజ్, వికారాబాద్ జిల్లా ఎండి నశీర్, నారాయణఖేడ్ జిల్లా సమీర్ సాదక్, ఖాదర్, దంతల ప్రేమానందం, దత్తురాం, జార్జ్, మహమ్మద్ భాషా, పెద్దపల్లి సురేష్ రాజు, జైపాల్ తదితర జేఏసీ నాయకులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాయిల సింగవరంలో బీఆర్ఎస్ శ్రేణుల నల్లబ్యాడ్జ్ నిరసన



అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామంలో కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ జాతి పిత, తొలి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కేసీఆర్ గారి ప్రతిష్టను దిగజార్చే కుట్రలో భాగంగానే SIT నోటీసులు జారీ చేశారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపుతోనే ఈ చర్యలు చేపట్టారని ఆరోపించిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన ఈ విధానాలను తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు అండగా నిలబడి పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా పార్టీ నాయకులు స్పష్టం చేశారు.




## రాష్ట్రంలో వెంటనే NEP- 2020 అమలు చేయాలి - తపస్ జిల్లా సమావేశంలో భాస్కర్ దేశ్ డిమాండ్

సంగారెడ్డి ఫిబ్రవరి 1( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ )సంగారెడ్డి పట్టణంలోని మాధవ సదన్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంగారెడ్డి జిల్లా శాఖ జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు దత్తాత్రి అధ్యక్షతన నిర్వహించగా, ఈ సమావేశంలో పాల్గొన్న తపస్ రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని తక్షణమే ప్రకటించాలి, సీపీఎస్ బకాయిలను గ్రీన్ ఛానల్ ద్వారా ఒకే నెలలో పూర్తిగా చెల్లించాలి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం-2020 (NEP-2020)ను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలి, ఉపాధ్యాయులు-ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణకు సిద్ధంగా ఉన్నామని సమావేశం హెచ్చరించగా, ఈ సమావేశం సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా సాగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్, వివిధ రాష్ట్ర స్థాయి విభాగాల కో-కన్వీనర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా బాధ్యులు, మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు తపస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## జోగిపేట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిషాన్ వివాహ విందులో మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి ఫిబ్రవరి1( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)సంగారెడ్డి పట్టణంలోని తాహెర్ ఫంక్షన్ హాల్‌లో జోగిపేట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ జిషాన్ నిర్వహించిన వివాహ విందు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు షేక్ మహబూబ్, సంతోష్ కుమార్, లక్ష్మణ్, కాంగ్రెస్ మైనారిటీ యూత్ నాయకులు షేక్ హజారుద్దీన్, మహమ్మద్ హసీఫ్, చోటు, షేక్ అమెర్, మహమ్మద్ బషీర్, అధినన్, చక్రి, ఖలేద్ తదితరులు పాల్గొన్నారు.




## ఏపీ అంగన్వాడీ ఉద్యోగాలు 2026 - ఉచిత బైక్‌లతో ప్రత్యేక సౌకర్యం

సందేశం టైమ్స్ఆం,ధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగాల భర్తీ కోసం 2026 నోటిఫికేషన్ విడుదలైంది. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ భర్తీ ద్వారా రాష్ట్రంలో మహిళా సంక్షేమ, చిన్నపిల్లల పోషణ, విద్యా కార్యక్రమాల్లో సేవలందించే అంగన్వాడీ సిబ్బందిని నియమించనున్నారు.అదేవిధంగా, రాష్ట్రంలో నిరుపేద, దివ్యాంగులుగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగులకు ఉచితంగా బైకులు అందించే ప్రత్యేక సౌకర్యం కూడా అందజేయనున్నారు. ఈ పథకం ద్వారా ఉద్యోగులకు సౌకర్యం, ప్రయాణ సులభత, పని సామర్థ్యం పెరుగుతుందని అధికారులు తెలిపారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.